05 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 212 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## నల్లమల సాగర్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ..

### సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశం అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**

గోదావరిపై ఏపీ తలపెట్టిన పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సీనియర్ న్యాయ

## పదేళ్లలో పేదోడికి గూడు ఇవ్వని

# దౌర్భాగ్య ప్రభుత్వం!

- బొమ్మలు చూపి మోసం చేసిన గత పాలకులకు గుణపాఠం తప్పదు
- ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు..
- ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం
- ఏదులాపురంలో రూ. 1.07 కోట్ల పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



**ఖమ్మం వెలుతురు జనవరి 04:**

గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభుత్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేదవాడు తలదాచుకునే నీడ ఇవ్వకుండా పదేళ్లు బొమ్మలు చూపి కాలక్షేపం చేశారు. కానీ మన ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు.

**- మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదు**

గత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీలతో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**- సంక్షేమంలో సరికొత్త అధ్యాయం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే,

## మొత్తం కేంద్ర నిధులతో చేపట్టే పనులు

- అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యేల భూమి పూజ





## భస్మాసురుడికి కజిన్ బ్రదర్ కేటీఆర్ ...

- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**

భస్మాసురుడికి కజిన్ బ్రదర్ కేటీఆర్ అని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మహేష్ గౌడ్ ఇంకా ఏమన్నారంటే...కేటీఆర్ లో అహంకారం పరాకాష్టకు చేరిందిబంగారు తెలంగాణను భ్రష్టు పట్టించిన భ్రష్టాసుర సైన్యం బిఆర్ ఎస్ నేతలదినిరుద్యోగుల ఉసురు తగలడం వల్లే బిఆర్ ఎస్ పార్టీకి ఈ పరిస్థితిబీసీల పట్ల చిత్త శుద్ధితో 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్టం

## MGNREGA పరిరక్షణకు ఏఐసీసీ 'MGNREGA బచావో సంగ్రామ్' సమన్వయ కమిటీ ఏర్పాటు

- మంత్రి సీతక్క కు కీలక బాధ్యతలు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా AICC MGNREGA బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏఐసిసి నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత స్థాయిలో విస్తృత నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది.ఈ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం కోసం ఏఐసిసి ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. గ్రామీణ పేదలు, కూలీల హక్కుల పరిరక్షణకు జరుగుతున్న ఈ జాతీయ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డా.దనసరి అనసూయ సీతక్కకు కీలక బాధ్యతలు అప్పగించారు. అజయ్ మాకెన్ కన్వీనర్‌గా ఉన్న ఈ కమిటీలో జైరాం రమేష్, సందీప్ దీక్షిత్, డా. ఉదిత్ రాజ్,

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు





## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

- విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్
- విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- 96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు
- జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు

## ఇంటర్, డిగ్రీ స్థాయికి బ్రెయిలీ పుస్తకాలు

- రాష్ట్రంలో తొలిసారి బ్రెయిలీ క్యాలెండంది
- వ్యాంగులకు అన్నలా తోడుంటా...త్వరలో ఉచిత బస్సు ప్రయాణం
- లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**

లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా ఆదివారం మలక్‌పేట్‌లోని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధులకు మాత్రమే కాదు, సమాజానికే వెలుగు చూపిన మహనీయుడని పేర్కొన్నారు.





అంధత్వాన్ని శాపంగా కాకుండా అవకాశంగా మార్చిన వ్యక్తి బ్రెయిలీ అని, ఆయన ఒక వ్యక్తి కాదని, ఒక ఆలోచనడ ఒక ఉద్యమమని అన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని, తాను శాఖ బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు అవుతోందని మంత్రి తెలిపారు. ఈ కాలంలో దివ్యాంగుల సమస్యలపై నిరంతర దృష్టి పెట్టి చిత్తశుద్ధితో పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. తాను ఒక మంత్రి మాత్రమే కాదని, దివ్యాంగులకు అన్నలా తోడుగా

## రెండేళ్లలో మక్తల్ -నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పూర్తి

- రైతులకు ఎకరానికి 20 లక్షల చొప్పున నష్టపరిహారం
- భూ నిర్వాసితుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి....

**నారాయణపేట వెలుతురు జనవరి 04:**



మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు పరిహార చెక్కులను పంపిణీ చేశారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కోసం పోరాటం చేసిన అన్నీ పార్టీ లకు, ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్ట్ కోసం భూమి ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృత్ఞతలు తెలియజేశారు. భారత దేశ చరిత్ర లో ఏ ప్రాజెక్ట్ కు కూడా ఇంత నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. నారాయణపేట ప్రాంతమంతా వర్షాధారిత ప్రాంతం అని ఇక్కడ ప్రాజెక్ట్ కట్టాల్సిన ఆవిష్యకత ఎంతైనా ఉందన్నారు దానికి మక్తల్-నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒక్కటే శరణ్యమన్నారు. సీఎం మన ప్రాంతం బిడ్డ కాబట్టే భూనిర్వాసితులకు 14 లక్షల

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

### రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య

### రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం

### కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు



**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# పదేళ్లలో పేదోడికి గూడు ఇవ్వని దౌర్భాగ్య ప్రభుత్వం!



మన ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

**--అభివృద్ధికి చిరునామా ఏదులాపురం**

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చిన్నతండాలో రూ. 22 లక్షలు, సూర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించారని వారి కోరిక మేరకు మిగిలిపోయిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

**-ప్రజల దీవెనలే మా బలం**

ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని మంత్రి కోరారు. రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల సాగర్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ..

నిపుణులతో చర్చలు జరిపింది. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్ సోమవారం (నేడు) సుప్రీంకోర్టు లో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్నిఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్ కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ పనులు ఆపేలా సుప్రీంకోర్టు ఆదేశించాలని పలు అంశాలను ప్రస్తావించింది. మొదట్లో ఆమోదించిన మేరకు పోలవరం ప్రాజెక్టు పనుల స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కావని ఈ పిటిషన్ లో స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫిజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. అందుకు సంబంధించి కేంద్ర జల సంఘం, కేంద్ర జల మంత్రిత్వ శాఖ, గోదావరి నీటి యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ లో ప్రస్తావించింది.

## మొత్తం కేంద్ర నిధులతో చేపట్టే పనులు

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:**

ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. స్థానిక తాంసి బస్టాండ్ వద్ద పూర్తిగా కేంద్రం నిధులు 107 కోట్లు తో చేపట్టే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే ఆదివారం భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్మించ తలపెట్టిన అండర్, ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని అన్నారు. ప్రస్తుతం కేంద్రం పూర్తిస్థాయి నిధులతో ఈ పనులను చేపడ్డటం జరుగుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా మూతపడిన సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కృషి చేస్తే, తాను ఫ్యాక్టరీ నీ అమ్ముకుంటున్నారని బీఆర్ఎస్ వారు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు నష్టపరిహారం విషయంలో తను అండగా ఉంటానన్నారు.

## భస్మాసురుడికి కజిన్ బ్రదర్ కేటీఆర్ ...

తెచ్చాంఉరి తీయడం అంటే తప్పు చేసిన వారికి శిక్ష వేయడం. ఎన్నో ఆశలతో కోట్లాది తెచ్చుకున్న తెలంగాణను బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురి చేసింది. కాబట్టి వారిని శిక్షించాలి.కాంగ్రెస్ రెండేళ్ల ప్రజా పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి దిశలో సాగుతుంది. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించి ప్రజాదరణ పొందింది.కాంగ్రెస్ చేసిన రైతు రుణ మాఫీ, రైతు భరోసా బిఆర్ఎస్ కేటీఆర్ కి కనిపించడం లేదా?మహిళలకు ఫ్రీ బస్, ఉచిత కరెంట్, సబ్సిడి గ్యాస్, సన్నబియం వంటి సంక్షేమ పథకాలు వారికి కనిపించడం లేదా.రికార్డ్ స్థాయిలో ఉద్యోగాలు ఇచ్చిన విషయం వారికి కనిపించడం లేదా.బడుగు బలహీన వర్గాల వారి కోసం కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు చేసినందుకు మమ్మల్ని శిక్షించాలా? లేకపోతే బీసీ లకు మోసం చేసిన మిమ్మల్ని శిక్షించాలా?ఇప్పటికే కాళేశ్వరం అవినీతితో ప్రజలతో చికొట్టించుకున్న బిఆర్ఎస్ ఇప్పుడు పాలమూరు ప్రాజెక్టులో వారి బాగోతం బయట పడుతుంది అని భయంతో అసెంబ్లీ నుంచి పారిపోయారు. ఈ విషయాన్ని పక్క దోవ పట్టించడానికి చౌకబారు ప్రకటనలు చేస్తున్నారు.కేటీఆర్ మీ చెల్లి కవిత వేస్తున్న ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పండి. తరువాత కాంగ్రెస్ గురించి మాట్లాడు.రాష్ట్రాన్ని మీ పాలనలో అధోగతి పాలు చేసిన మిమ్మల్ని ప్రజలు అసెంబ్లీ లోకసభ పంచాయతీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో శిక్షించారు. అయినా మీరు మారడం లేదు. ఎవరిని ఉరి తీయాలో ప్రజలు ఇప్పటికీ పలు ఎన్నికల్లో నిరూపించారు. అయినా మీరు మారకపోతే ప్రజలే తరిమి కొడతారు.

## MGNREGA పరిరక్షణకు ఏఐసీసీ 'MGNREGA బచావో సంగ్రామ్' సమన్వయ కమిటీ ఏర్పాటు

ప్రియాంక్ ఖర్గే, మంత్రి సీతక్క, దీపికా పాండే సింగ్, డా. సునీల్ పంవార్, మానిష్ శర్మ సభ్యులుగా ఉన్నారు.వీ+బీ=జు+రా పథకాన్ని బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, గ్రామీణ భారతంలోని కోట్లాది కూలీల ఉపాధి హక్కులను కాపాడే లక్ష్యంతో ఈ బచావో సంగ్రామ్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా సాగనుందని ఏఐసిసి స్పష్టం చేసింది.

# ఇంటర్, డిగ్రీ స్థాయికి బ్రెయిలీ పుస్తకాలు

నిలుస్తానని భరోసా ఇచ్చారు.ప్రస్తుతం పదవ తరగతి వరకే బ్రెయిలీ లిపిలో పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అనేక మంది దివ్యాంగ విద్యార్థులు చదువు మధ్యలోనే మానేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరిపామని, రానున్న రోజుల్లో ఇంటర్మీడియట్‌తో పాటు డిగ్రీ స్థాయి వరకు బ్రెయిలీ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ దిశగా త్వరలోనే జీవో జారీ చేసి, దివ్యాంగ విద్యార్థులకు పూర్తి స్థాయి విద్యా అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తన పరిధిలో ఉన్న మేరకు వెంటనే పరిష్కరిస్తానని, తన పరిధిలో లేని అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నూటికి నూరు శాతం కృషి చేసి పరిష్కారానికి తీసుకెళ్తానని మంత్రి తెలిపారు. ఉద్యోగాలు, రిజర్వేషన్లు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, దివ్యాంగులు గౌరవంతో జీవించే శక్తివంతమైన పౌరులని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల బస్సు ప్రయాణ సమస్యపై వేదికపైనుండే రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. దివ్యాంగులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించే అంశంపై త్వరలోనే ముఖ్యమంత్రి స్థాయిలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఆలపించిన పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రొఫెషనల్ గాయకుల స్థాయిలో విద్యార్థులు పాటలు పాడటం అభినందనీయమని మంత్రి పేర్కొంటూ, ఇందుకు కీలకంగా కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.దివ్యాంగులకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరమని, ఈ సేవ ద్వారా సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి సంబంధించిన సమస్యలు, ఉద్యోగ భద్రత, క్యాడర్ స్ట్రెంత్ అంశాలపై బోర్డు మీటింగ్‌లో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతామని తెలిపారు. దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుతున్న వివిధ సంఘాలతో అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో తొలిసారిగా బ్రెయిలీ లిపిలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. అంధులతో పాటు సాధారణ ప్రజలు కూడా ఉపయోగించుకునే విధంగా ఈ క్యాలెండర్ రూపొందించబడిందని తెలిపారు. అలాగే దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను మంత్రి అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులందరికీ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే లూయిస్ బ్రెయిలీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని చెప్పారు. "నేటి ప్రజాపాలన ప్రభుత్వంలో దివ్యాంగులకు కోర్టు ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. దివ్యాంగులు స్వయం సమృద్ధి సాధించేలా రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు 6,000 వికలాంగుల సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను ఏర్పాటు చేశామని వెల్లడించారు,దివ్యాంగుల ఉద్యోగుల కోసం వారు పనిచేస్తున్న చోటే ప్రమోషన్లు పొందేలా జీవో నంబర్ 34 జారీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపామని, పోలీస్ శాఖ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో ఏర్పడిన ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 40 శాతం బెంచ్‌మార్క్ వైకల్యానికి దివ్యాంగులకు పరికరాలు అందిస్తున్నామని, ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే లక్ష రూపాయల అదనపు ప్రోత్సాహం ఇస్తున్నామని గుర్తు చేశారు.త్వరలోనే తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా సుమారు 8,000 మందికి ఉచితంగా పరికరాలు అందిస్తాం మంత్రిఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ లేని విధంగా అంధులతో పాటు సాధారణ ప్రజలకు ఉపయోగపడేలా బ్రెయిలీ క్యాలెండర్‌ను కార్పొరేషన్ ద్వారా రూపొందించి, మంత్రి చేతుల మీదుగా విడుదల చేయడం గర్వకారణమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడంతో వేలాది మంది వికలాంగులు ఇళ్లు నిర్మించుకుంటున్నారని చెప్పారు.వికలాంగుల కార్పొరేషన్ ఉద్యోగులకు 2010, 2015, 2020 పీఆర్సీలను ఇటీవల దసరా రోజున అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో కార్పొరేషన్‌కు రూ.64 కోట్లు మాత్రమే కేటాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలో రూ.100 కోట్లు కేటాయించిందని తెలిపారు.ఆరు సంవత్సరాల లోపు వికలాంగ పిల్లలకు శస్త్ర చికిత్సలు, వైద్య సహాయం అందించి సాధారణ వ్యక్తులుగా మార్చేందుకు బాల భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు వికలాంగుల ఆత్మబంధువులని అన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్ శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ, వికలాంగులువికలాంగులు లేదా వికలాంగులుసకలాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్ష్మికి అదనంగా లక్ష రూపాయలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణతో పాటు అధికారులు, వందలాది మంది దివ్యాంగులు, సంక్షేమ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు.వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.


## రెండేళ్లలో మక్తల్ -నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పూర్తి

నుండి 6 లక్షలకు పెంచి 20 లక్షల నష్ట పరిహారం వచ్చిందని తెలిపారు. ఎకరానికి ఆరు లక్షలు పెంచేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టపడ్డానని తెలిపారు.నాకు ఏమి ఇవ్వకున్నా రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి అని సీఎం దగ్గర ప్రాధేయ పడ్డానని వివరించారు. 4500 కోట్ల తో మక్తల్-నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్ట్ ను రెండేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పం తో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళు_తున్నాడని తెలిపారు. జీవో 333 మిగతా ప్రాంత రైతులకు వరప్రదాయిని అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులు డబ్బులు వృధా చేయకుండా మళ్ళీ భూమి కొనుక్కోండని వారికి సలహా ఇచ్చారు. గతంలో లాగా కాకుండా ఇప్పుడు డబ్బులు ఇచ్చాకే ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గత బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం 30 కిలోమీటర్లు ల దూరం లో ఉన్న కృష్ణా నది నుండి నీళ్ల ను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా కమిషన్ల కోసం 330 కిలోమీటర్లు దూరం తిప్పి నీళ్లను తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆంధ్రా లో సర్ ఆర్థర్ కాటన్ లాగా మక్తల్ -నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టుతో రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రాంతం లో నిలిచి పోతడన్నారు. ఈ ప్రాజెక్టు కోసం పోరాటం చేసిన నేను భూ నిర్వాసితులకు చెక్కులు ఇచ్చే గొప్ప అవకాశం దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరి వేస్తే సిరి అని నిరూపించామన్నారు. ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం, వరి కి గిట్టు బాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.ఈ జిల్లాలో ప్రతి గ్రామానికి బీ.టీ రోడ్డు వేయించే బాధ్యత నాది అని తెలిపారు210 కోట్ల తో మక్తల్ - నారాయణపేట 4 లేన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. విద్య, ఉద్యోగం, అభివృద్ధి,సంక్షేమం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు కాంగ్రెస్ నాయకుడు శివ కుమార్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్. డి. ఓ రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడ ఆడాలంటే నేడు డబ్బు ఉండాలి పర్వత్ అయినా ఉండాలి డబ్బు పెట్టు సెలక్షన్ పట్టు

**రొడ్డ శ్రీధర్ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు మరియు నగర మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ కరీంనగర్.**

**కరీంనగర్ వెలుతురు జనవరి 04:**



నేటి రోజులలో క్రీడలు ఆడాలంటే క్రీడాకారులు లేరు కానీ ఎక్కడో అక్కడ కొంతమంది మాత్రమే క్రీడాకారులు తయారవుతున్నారు ఆ తయారవుతున్న దానిలో క్రీడలని నమ్ముకొని ముఖ్యంగా మన వాలీబాల్ క్రీడనీ నమ్ముకున్న క్రీడాకారులు రాత్రి పగలు అనకుండా కష్టపడుతూ క్రీడను నేర్చుకుంటున్నారు. కానీ ఇట్టి సమయంలో సెలక్షన్ కి వెళ్ళినప్పుడు అక్కడ క్రీడను నమ్ముకుని క్రీడాకారుడు తన యొక్క ప్రతిభను చూపించినప్పుడు అట్టి ప్రతిభను లెక్కచేయకుండా వాలీబాల్ క్రీడను డబ్బుతో పర్వత్తో ముడి వేస్తున్నారు. నేటి వాలీబాల్ అసోసియేషన్ వారు ఇలా చేయడం ద్వారా వాలీబాల్ క్రీడా కనుమరుగవుతుందని మరియు మరొక క్రీడాకారుడు తయారు కావడానికి ఉత్సాహం చూపించలేకపోతున్నారు. దయచేసి క్రీడలను డబ్బుతో ముడి పెట్టవద్దని ఇలా చేయడం ద్వారా క్రీడతో పాటు క్రీడా అసోసియేషన్ వారు ఎంతో అవమానంతో కూడుకున్నది ఇలా చేయడం ద్వారా క్రీడాకారులు వాలీబాల్ ఆడాలంటే డబ్బు పెట్టు సెలక్షన్ పట్టు అని అంటున్నారు. డిసెంబర్ 13 నుంచి 16 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్ లో మన రాష్ట్ర జట్టు ఎంపిక జరిగింది. ఈ టోర్నమెంట్లో అనేక కారణాలు చెప్పి కొంతమంది క్రీడాకారులను టోర్నమెంట్ ఆడనీయలేదు. అలాగే టోర్నమెంట్ ఆడిన మంచి క్రీడాకారులు సెలక్షన్ కాలేరు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెందిన ఇద్దరు మంచి క్రీడాకారులను సెలక్షన్ చేయలేదు. రాష్ట్రంలో 8 మంది క్రీడాకారులు వివిధ కారణాలతో జట్టులోకి తీసుకోలేదు. గుర్తింపు లేని వాలీబాల్ సంఘానికి రాష్ట్రంలో గుర్తింపు లేని ఒలంపిక్ మరియు మన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ దీనికి వత్తాసు పలుకుతుంది , నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు అన్యాయం జరుగుతుంది కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి గారు దీనిపై దృష్టి సాధించాలని మా క్రీడాకారుల తరఫున మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఇవాళ ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు. అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు.




**మేడిపల్లి వెలుతురు జనవరి 04:**

మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్..తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్ల నియామకాల్లో బీసీలకు స్థానం కల్పించాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**



హైదరాబాద్ వెలుతురు జనవరి 04:సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందనీ, బీసీలకు స్థానం కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈమెయిల్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ మరియు నలుగురిని కమిషనర్ లుగా నియమిస్తే అందులో ఒక్క బీసీని కూడా నియమించకపోవడం చాలా బాధాకరమని గతంలో నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా అరవై శాతం పైగా ఉన్న బీసీలకు ఇలాగే అన్యాయం జరిగిందని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల నియామకాలు బిసి రిజర్వేషన్ల హక్కులకు భంగం కలిగించడమేనని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి బీసీలపై కాంగ్రెస్ యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

# పెద్దఅంబర్ పేట్ లో ఘనంగా టిజిఓ నేత ఏనుగుల సత్యనారాయణ పదవి విరమణ.

**- పెద్దఎత్తున పాల్గొన్న పలు సంఘాల నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు.**




**బషీర్ బాగ్ వెలుతురు 04 జనవరి :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రెటరీ, ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏనుగుల సత్యనారాయణ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ శనివారం రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట్ లోని వీఆర్సి కన్వెన్షన్ హాల్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ పెద్దలతో పాటు సంఘంలోని వివిధ డిపార్ట్మెంట్ నుండి పెద్ద ఎత్తున ఆఫీసర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14ఏళ్లుగా టిజిఓ సంఘానికి విశేష సేవలు సత్యనారాయణ అందించారన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఆయన సంఘం తరపున కూడా చాలా పనిచేశారన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్ని క్లిష్ట పరిస్థితి లలో ఆయన నేను ఉన్న అని ముందుకు వచ్చి పనిచేశారన్నారు.ఉద్యోగ రిత్యా ఉన్నత స్థానంలో ఉన్నాకుడా అందరిని కలుపుకొని ముందుకు వెళ్ళేవాడని తెలిపారు. సంఘాన్ని అడ్డం పెట్టుకొని మంచి స్థానాలలో ఉద్యోగం చేయాలని ఏనాడు ఆలోచించలేదని తెలిపారు. ప్రభుత్వంతో సమావేశాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొన్నారని తెలంగాణ ప్రభుత్వ అధికారుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని అన్నారు.ఆయన పదవి విరమణ పొందిన ఆయన ఆలోచనలు సూచనలతో తాము ఉద్యోగుల భద్రత కోసం ముందుకు వెళ్తామని తెలిపారు. అయితే ఏనుగు సత్యనారాయణ మొదటగా టీచర్ గా పనిచేసి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లో ఎస్సై స్థాయి నుండి ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా పదవి విరమణ పొందారు. గత 5 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల బిల్లులను ఇచ్చిన మాట ప్రకారం రూ.4700 కోట్లు రూపాయలు ఇప్పటి వరకు ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించిన గణత సీఎం రేవంత్ రెడ్డిది పోరాడిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ది అని గుర్తు చేశారు. దీనిలో సత్యనారాయణ చాలా కృషి చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన వారంతా సత్యనారాయణ దంపతులను సన్మానించారు. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు, టీజీవో సీనియర్ నాయకులు విఠల్, జనరల్ సెక్రెటరీ బీ.శ్యామ్, టిజిఈ జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, మున్సిపల్ అధికారుల సంఘం నాయకులు తిప్పర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండవ డివిజన్ ఓటరు జాబితాను సరి చేయాలి..

**- మున్సిపల్ కమిషనర్ కు కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ వినతి**

**కరీంనగర్ వెలుతురు జనవరి 04:**


తేది: 04-01-2026

కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ డివిజన్ ఓటరు జాబితాకు సంబంధించి అనేక పొరపాట్లు , తప్పిదాలు జరిగాయని , వెంటనే ఇక్కడి డివిజన్ ఓటర్ జాబితాను సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని బిజెపి మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. డివిజన్లో తప్పుడుగా నమోదు చేసిన ఓటర్లను తొలగించాలని, రెండవ డివిజన్ సంబంధించిన ఓటర్లను మూడవ డివిజన్ లో కలిపిన విషయం లో , సవరణలు చేపట్టాలని అందుకు సంబంధించి నాలుగు ప్రధాన అంశాల పై, పూర్తి వివరాలను తెలియజేస్తూ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆదివారం రోజున నగరపాలక సంస్థలో నాలుగు వినతి పత్రాలను శ్రీనివాస్ సమర్పించారు.

# సోమనాథ్ ఆత్మగౌరవ పర్వం
# సహస్రాబ్ద అఖండ విశ్వాసం (1026-2026)



**శ్రీ నరేంద్ర మోదీ**

**- భారత ప్రధానమంత్రి,**
**శ్రీ సోమనాథ్ ట్రస్టు ఛైర్మన్)**

సోమనాథ్... ఈ పదం చెవినబడగానే మన హృదయాంతరాళం పులకాంకితమై, మదిలో సగర్వ భావన మెదలుతుంది. ఇది భారతీయాత్మ అనంత స్పందన. ఈ అద్భుత ఆలయం పశ్చిమ భారత తీరంలోని గుజరాత్ రాష్ట్రం ప్రభాస్ పటాన్ అనే ప్రదేశాన్ని పావనం చేస్తోంది. దేశంలోని 12 జ్యోతిర్లింగాల ప్రాశస్త్యాన్ని 'ద్వాదశ జ్యోతిర్లింగ' స్తోత్రం ప్రస్తుతిస్తుంది. "సౌరాష్ట్రే సోమనాథం ..." అంటూ ఆరంభమయ్యే ఈ స్తోత్రం, తొలి జ్యోతిర్లింగ నెలవుగా సోమనాథ్ నాగరికత, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండాడ ఈ శ్లోకం జ్యోతిర్లింగ మహత్తును ఇలా చాటిచెబుతుంది.

సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపై' ప్రముచ్యతే।
భతే ఫలం మనోవాంఛితం మృత' స్వర్గం సమాశ్రయేత్॥

అంటే- "సోమనాథ్ శివలింగ దర్శన మాత్రాన జీవుడు పాప విముక్తుడై సదాశయాలను నెరవేర్చి, మరణానంతరం స్వర్గ ప్రాప్తినొందుతాడు" అని అర్థం.కానీ, లక్షలాది భక్తజనం భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించిన ఈ సోమనాథ్‌పై దురదృష్టవశాత్తూ విధ్వంసమే ఏకైక ధ్యేయంగా విదేశీ దురాక్రమణదారులు దండయాత్రలు చేశారు.ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయానికి 2026 సంవత్సరం ప్రత్యేకమైనది. ఈ ఐతిహాసిక పుణ్యక్షేత్రంపై తొలి దాడికి ఈ ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు సుసంపన్న ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు.అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవం దిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్య దీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. ఈ మేరకు ఆలయ పునరుద్ధరణ అనంతరం 1951 మే 11వ తేదీన అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షాన నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు జ్యోతిర్లింగ భాగ్యం కల్పిస్తూ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.సోమనాథ్‌పై వెయ్యేళ్ల నాటి తొలి దండయాత్ర, అక్కడి దురాక్రమణదారుల క్రూరత్వం, పుణ్యక్షేత్ర విధ్వంసం వంటి అమానుష ఘట్టాలను వివిధ చారిత్రక గ్రంథాలు సవివరంగా నమోదు చేశాయి. వాటిని చదివే ప్రతి పాఠకుడి గుండె విలవిలలాడుతూ లిప్తపాటు విచలితమవుతుంది. ప్రతి పంక్తిలోనూ బట్టబయలయ్యే హింస, క్రూరత్వం వెయ్యేళ్లు గడిచినా మరపురాని విషాద భారాన్ని మన మనోఫలకంపై మోపుతాయి.భారత దేశంపైన, ప్రజల మనోధైర్యం మీద అది చూపిన పెను దుష్ప్రభావాన్ని ఒకసారి ఊహించండి. సముద్ర తీరంలోగల సోమనాథ్ ఆలయం అమేయ ఆర్థిక శక్తితో సమాజానికి సాధికారతనిచ్చింది. అన్నింటినీ మించి సోమనాథ్‌కు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. నాటి సమాజంలోని సముద్ర వ్యాపారులు, నావికులు సోమనాథ్ వైభవ గాథలను దేశదేశాలకు విస్తృతంగా మోసుకెళ్లారు.అయినప్పటికీ, తొలి దాడికి సహస్రాబ్ది పూర్తయ్యాక కూడా సోమనాథ్ గాథ విధ్వంస నిర్వచనంగా నిలవకపోవడంపై నిస్సందేహంగా నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఆలయం ఈనాడు భరతమాత కోట్లాది బిడ్డల అఖండ ధైర్యానికి నిర్వచనంగా నిలుస్తోంది.ఎన్నడో వెయ్యేళ్ల కిందట 1026లో మొదలైన మధ్యయుగపు అనాగరిక దండయాత్ర, ఇతరులను కూడా సోమనాథ్‌పై పదేపదే దాడులకు 'ప్రేరేపించింది.' దేశ ప్రజలను, సంస్కృతిని దాస్య శృంఖలాల్లో బంధించే ప్రయత్నాలకు నాంది పలికింది. కానీ, ఆలయంపై దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ రక్షణ కుడ్యంలా నిలిచి, ఆత్మార్పణకూ వెరవని వీరపుత్రులు, పుత్రికలు ఎందరో ఉన్నారు. దాడి జరిగిన ప్రతిసారి మనదైన గొప్ప నాగరికతకు వారసులుగా వారు పుంజుకుంటూ తరతరాలుగా ఆలయ పునర్నిర్మాణం, పునరుజ్జీవనానికి పాటుపడుతూనే వచ్చారు. ఇటువంటి మహనీయులలో అహల్యాబాయి హోల్కర్ ప్రముఖులు. సోమ్‌నాథ్‌లో భక్తులు ప్రార్థనలు చేసుకునేలా ఆమె అందించిన అవిరళ కృషి వెలకట్టలేనిది. అటువంటి మహానుభావులు జీవించిన నేలపై నడయాడగలగటం నిజంగా మన అదృష్టం.స్వామి వివేకానంద 1890 దశకంలో సోమనాథ్‌ను సందర్శించినపుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యారు. నాటి తన అనుభవాన్ని 1897లో చెన్నై నగరంలో ఓ కార్యక్రమం సందర్భంగా- "దక్షిణ భారతంలోని ప్రాచీన ఆలయాలతోపాటు గుజరాత్‌లోని సోమనాథ్ వంటివి మనకు అపార జ్ఞానప్రదాతలు. ఎన్నో పుస్తకాలు వివరించలేని జాతి చరిత్రపై మనకు మరింత లోతైన అవగాహనను అందిస్తాయి. వంద దాడులను భరించిన గుర్తులతోనే కాకుండా వంద పునరుజ్జీవన చిహ్నాలతో ఈ ఆలయాలు ఎంత వైభవంగా నిలిచాయో గమనించండి. నిరంతర విధ్వంసం, శిథిలాల నుంచి నిరంతర పునరుజ్జీవనంతో మునుపటి ఠీవితో ఎంత శక్తిమంతంగా విలసిల్లుతున్నాయో చూడండి! అదే జాతీయ మనోభావనడ జాతీయ జీవన స్రవంతి. అనుసరిస్తే అది అమేయ యశస్సు వైపు మనల్ని నడిపిస్తుంది. ఆ జీవన స్రవంతిని వీడితే ఫలితం మరణమే! ఆ మార్గం వదిలిపెడితే ప్రభావం ఆత్మనాశనం, వినాశమే!" స్వాతంత్ర్యానంతరం సమర్థుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1947లో దీపావళి వేళ ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన సర్దార్ పటేల్.. అక్కడే ఆలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించారు. చివరికి 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ వేడుకకు హాజరయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించాలని కలలుగన్న యోధుడు సర్దార్ సాహెబ్ ఆ సమయానికి భౌతికంగా ఈ లోకంలో లేరు. కానీ, ఆయన స్వప్నం సాకారమై దేశం ఎదుట సగర్వంగా నిలిచింది. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పరిణామం పట్ల అంతగా ఉత్సాహం చూపలేదు. ఎంతో విశిష్టమైన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఈ కార్యక్రమం భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు. కానీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. అనంతర పరిణామాలు చరిత్ర పుటల్లో నిలిచే ఉన్నాయి. సర్దార్ పటేల్‌కు ఎంతో అండగా నిలిచిన కె.ఎం. మున్షీని స్మరించుకోకపోతే సోమనాథ్ గాథ అసంపూర్ణమే అవుతుంది. 'సోమనాథ: నిత్య క్షేత్రం (సోమనాథ: ది ష్రైన్ ఎటర్నల్)' గ్రంథంతోపాటు.. సోమనాథ్‌పై ఎన్నో సమాచారభరిత, విజ్ఞానదాయకమైన రచనలు చేశారు.నిజానికి, మున్షీ తన గ్రంథ శీర్షికలో చెప్పినట్టు.. ఆత్మ నిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. 'నైనం ఛిందన్తి శస్త్రాని' అని గీతలో చెప్పినట్టు అది ధ్వంసం చేయ శక్యంగాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో అవరోధాలనూ, ఆటుపోట్లనూ ఎదుర్కొని వైభవోపేతంగా నిలిచిన సోమనాథ్ కన్నా మిన్నగా మరేది దీన్ని వివరించగలదు?వందల ఏళ్ల దాడులనూ, వలసవాద దోపిడీనీ తట్టుకొని నిలబడి.. నేడు ప్రపంచ వృద్ధిలో అత్యంత ఆశాజనకమైన దేశంగా ఎదిగిన భారత ప్రగతిలోనూ ఇదే స్ఫూర్తి తొణికిసలాడుతోంది. నేడు భారత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందంటే.. మన విలువలు, భారతీయుల దృఢ సంకల్పమే దానికి మూలం. ప్రపంచం ఆశతో, ఆశాభావంతో భారత్‌ను చూస్తోంది. సృజనాత్మకత నిండిన మన యువతపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. మన కళ, సంస్కృతి, సంగీతం, పండుగలు ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కొన్ని అత్యంత తీవ్రమైన సవాళ్లకు భారత్ పరిష్కారాలను చూపుతోంది.అనాది కాలం నుంచి వివిధ వర్గాల ప్రజలను సోమనాథ్ ఏకం చేస్తోంది. శతాబ్దాల కిందటే పూజ్య జైన సన్యాసి కలికాల సర్వజ్ఞ హేమచంద్రాచార్యులు సోమనాథ్‌కు వచ్చారు. అక్కడ ప్రార్థన అనంతరం.. 'భవబీజాంకురజననా రాగాద్యా' క్షయముపగతా యస్య' అనే శ్లోకాన్ని ఆయన చెప్పాడంటారు. అంటే "లౌకిక కర్మ బీజాలను నశింపజేసే వాడికీ.. రాగద్వేషాలనూ, సమస్త క్లేశాలనూ తుడిచిపెట్టే వాడికీ వందనాలు" అని అర్థం. నేడు మన మనస్సులోనూ, ఆత్మలోనూ ఒక బలమైన చైతన్యాన్ని రగిలించే అద్భుత శక్తి సోమనాథ్‌కు ఉంది.1026లో మొదటిసారి దాడి జరిగి వెయ్యేళ్లు గడిచినా.. సోమనాథ్ వద్ద సాగరం నేటికీ అంతే గంభీరంగా గర్జిస్తోంది. సోమనాథ్ తీరాన్ని తాకే అలలు అద్భుతమైన కథను చెబుతున్నాయి. ఆటంకాలెన్నెదురైనా.. ఆ అలల మాదిరిగానే మళ్లీ సోమనాథ అభ్యుదయం తథ్యం.నాటి దురాక్రమణదారులు నేడు గాలిలో కలిసిన ధూళి కణాలయ్యారు. వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మిగిలాయి. వారంతా చరిత్ర గ్రంథాల్లో పాదసూచికలు మాత్రమే. సోమనాథ్ మాత్రం దిగంతాలకు అతీతంగా దేదీప్యమై వెలుగులు విరజిమ్ముతోంది. 1026 నాటి దాడితో ఏమాత్రమూ చెక్కుచెదరని ఆ అజేయమైన, చిరతరమైన స్ఫూర్తిని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది. సోమనాథ్ ఒక ఆశా గీతం. ద్వేషం, మతోన్మాదాలకు తాత్కాలికంగా ధ్వంసం చేసే శక్తి ఉండవచ్చు. కానీ సత్యమూ, ధర్మంపై అచంచలమైన విశ్వాసమూ అమరత్వాన్ని సృజించగలవని సోమనాథ్ చాటుతోంది.వెయ్యేళ్ల కిందట దాడికి గురై, తర్వాత కూడా నిరంతర దాడులను ఎదుర్కొన్న సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ సగర్వంగా నిలిచినట్టే.. మనం కూడా పరాయి దండయాత్రలకు ముందున్న, వెయ్యేళ్ల కిందటి మన దేశ మహా వైభవాన్ని పునరుద్ధరించుకుని తీరుతాం. శ్రీ సోమనాథ మహాదేవుడి ఆశీస్సులతో, వికసిత భారత నవ సంకల్పంతో మనం ముందుకు సాగుతున్నాం. విశ్వకల్యాణమే పరమావధిగా.. మన నాగరికతా స్ఫూర్తి దిశానిర్దేశం చేస్తోంది.

*జై సోమనాథ్!*

# ఆదివాసి బీజాల సుందర శిల్పాలతో సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం

- **గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామ.**
- **చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ.**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**

**ములుగు జిల్లా వెలుతురు జనవరి 04:**





ఆదివాసీ బీజాల సుందర శిల్పాలతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామగా నిలుస్తుందని, చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించడానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మహబూబాబాద్ ఎస్పీ శబరిష్ , భూపాల పల్లి ఎస్.పి. సిరిశెట్టి సంకీర్త్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను, ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హోటల్ జంక్షన్ సుందరికరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు



స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను , నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్నా ఆనకట్టల నిర్మాణ పనులను పరిశీలించారు.జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబు చికెన్ క్యాంటీన్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి దనసరి అనసూయ సీతక్క, కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం మంత్రులు ఎం పి బలరాం నాయక్ తో కలిసి మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రాకారం పిటి బీమ్స్ అమరికా పనులను, గద్దెల రాతి స్తంభాలపై బ్రాకెట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణ మరియు జాతర సివిల్ వర్క్స్, క్యూ లైన్స్ షెడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12వ తేది వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మలను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేడారం జాతర చుట్టూ ప్రక్కల ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా బోర్ వెల్స్ చేతి పంపులు ఏర్పాటు చేయాలని, మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుంచి జనవరి 31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు.జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులను చేపట్టాలని , పనుల విషయం లో నిర్లక్ష్యం వహిస్తే అధికారులు ఐనా గుత్తేదారులకు ఐనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎం పి బలరాం నాయక్ లు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొని, ఆలయ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ...దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా, కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.అనుకున్న గడువులోగా ఆలయ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి.ఈనెల 20వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నాం అని తెలిపారు.సమ్మక్క సారలమ్మ భక్తులు సంతోషపడే విధంగా శుభవార్తగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం జాతరను పురస్కరించుకొని ప్రతి జాతరకు వచ్చే దాని కంటే కూడా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని రాష్ట్రాలకు చెందిన కోట్లాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేస్తున్నారని, దానికి తగ్గట్టుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.సమ్మక్క సారలమ్మ జాతరలో మౌలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నారు. అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని, తక్కువ సమయంలో రాతితో 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాం అని స్పష్టం చేశారు.ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించుకున్నది మొదలుకుని అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా సాగే విధంగా సహకరిస్తున్న, సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు.అనంతరం హెలిప్యాడ్ లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎం పి బలరాం నాయక్ లు హైదరాబాద్ కు బయలు దేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , మహబూబాబాద్ ఎస్పీ శబరిష్, భూపాలపల్లి ఎస్పీ శిరీషెట్టి సంకీర్త్, ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఓఎస్ డి శివ ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి మీద ఆన ! అంతా నిజమే చెప్తా !



**దేవుడి మీద ఆన ! అంతా నిజమే చెప్తా ! తెలంగాణ ప్రజలు, ప్రయోజనాలే నాకు ముఖ్యమని తెలంగాణ అసెంబ్లీలో సాక్షాత్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణం చేస్తూ అన్న మాటలు తెలంగాణ వ్యాప్తంగా చర్చ అయింది.**

**చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. చీమునెత్తురున్న వారు తెలంగాణ నీటిని ఆంధ్రాకు తాకట్టు పెడతారా?. తెలంగాణ హక్కులను ఎవరు భంగం కలిగించినా నిటారుగా నిలబడి కొట్లాడుతాను, పాలమూరు ప్రాజెక్టును కట్టి తీరుతానని స్పష్టంగా చెప్పాడు. ఆవేశంగా చెప్పినా, కోపంగా చెప్పినా, బాధతో చెప్పినా, అర్థమయ్యేట్టు చెప్పినా, అర్థం చేసుకుని చెప్పినా, ముఖ్యమంత్రి ఆలోచన ఒక్కటే.. ఈ తెలంగాణ ప్రజలకు మేలు చేయాలని, చిన్న వయసులోనే దేవుడు నాకొక గొప్ప అవకాశం ఇచ్చాడని, ఎంతో మంది సీనియర్లు ఉన్నా దేవుడు నాకీ అవకాశమిచ్చిండు. ఆశామాషీ విషయం కాదు. ఇదొక గొప్ప బాధ్యత. దీన్ని దేవుడిచ్చిన బాధ్యతగా భావిస్తున్నాను.ఈ కుర్చీలో ఉన్నంత కాలం తెలంగాణకు నష్టం కలిగించే చిన్న తప్పు కూడా చేయను. నా బాధ్యతగా భావించి తెలంగాణ ప్రజలకు చెబుతున్నా. ఇది దేవుడిమీద ఆన అని చెప్పిన మాటలు సంచలనం రేపాయి. ఈ కుర్చీలో కూర్చున్నంత వరకు తెలంగాణ హక్కులకు భంగం కలగనివ్వనని శాసనసభలో ఉద్వేగంగా చెప్పడం జరిగింది.**

గత దశాబ్దాల కాలంగా నిత్యం కరువు, కాటకాలతో అన్నమో రామచంద్ర అంటూ ఉన్న ఊరును,కన్నవారిని , ఇల్లు, వాకిలి గొడ్డు ,గోదా వదిలి బతుకుదెరువు కోసం వలసలతో జీవిస్తున్న పాలమూరు ప్రజల గోడును ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలించిన ప్రభుత్వం పట్టించుకోక ,నిర్లక్ష్యంగా వ్యవహరించండతో పాలమూరు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. నీళ్ళు, నిధులు, నియామకాలు కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆస్ఫూర్తి ఊసే లేదు.2013లో కాంగ్రెస్ ప్రభుత్వం జూరాల నుండి నీళ్లను ఎత్తి పోసుకోవడానికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జీ.ఓ.ఇస్తే దానిని జూరాల నుండి కాకుండా 2015లో కర్వెన దగ్గర శంకుస్థాపన చేశారు. శ్రీ శైలం బ్యాక్ వాటర్ నుండి నీళ్లను తీసుకోని పనులు మొదలు పెడితే దానిపై కొందరు ఎన్జీటికి వెళ్ళడంతో పాటు పక్కరాష్ట్రం వాళ్ళు కోర్టులను ఆశ్రయించారు. ఇది గత పాలకుల నిర్లక్ష్యానికి పరకాష్టా. ఉమ్మడి రాష్ట్రంలో మొదట అనుమతులు వున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును గాలికి వదిలి ఉత్తర తెలంగాణకు వరప్రదాయినిగా తుమ్మడిగట్టు వద్ద నిర్మించాల్సిన కాళేశ్వరం మేడిగడ్డ వద్ద నిర్మిస్తే కూలీన సంగతి తెలిసిందే. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో టిఆర్ఎస్ ఒకటా రెండా లెక్కకు మించి తప్పులు చేసింది చివరకు 90 టిఎంసిల పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కేవలం 7.15 టిఎంసిలతో సాగునీరు కాకుండా తాగునీటి ప్రాజెక్టుగా మార్చిన ఘనత గత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రులుగా పని చేసిన కేసీఆర్, హారీష్ రావులు గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కింది.45 టిఎంసిలు చిన్న నీటిపారుదల కింద ,45 టిఎంసిలు గోదావరి జలాల కింద ప్రాజెక్టు డిజైన్ చేస్తే ఒకవైపు బచావత్ ట్రిబ్యునల్, మరోవైపు సిడబ్ల్యుసిల అనుమతులు లేక పాలమూరు ప్రాజెక్టు నిరాదరణకు గురైందని చెప్పవచ్చు. ఇది ఒకవైపు అయితే మరోవైపు గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ ఆనాటి పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తో దోస్తీ చేసి తెలంగాణ నీళ్లను దోచిపెట్టారు. రాయలసీమను రతనాల సీమను చేస్తానని చెప్పి పోతిరెడ్డిపాడు పొక్క పెద్దగా పెట్టి నీళ్లను తరలించిన కిమ్మనకుండా ఉండిపోయారు. పేరుకే తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు పోరాటం చేస్తామని చెప్పి ఉన్న నీళ్ళను ఆంధ్రకు తరలించారు. తెలంగాణ ప్రజలను మెసం చేసిన ఘనత కేసీఆర్ దే.కృష్ణా నదీ జలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కేటాయించిన 811 టిఎంసిలు నీళ్ళలో ఆంధ్రకు 512 తెలంగాణకు 299 టిఎంసిలు బచావత్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చిందాక వాడుకోవాలని నిసిగ్గుగా మామ ,అల్లుడు, ఆనాటి ప్రభుత్వం రాసి ఇచ్చిన సంగతి పాలమూరు ప్రజలు గమనించాలి. వాస్తవానికి కృష్ణానది జలాలు ఉమ్మడి పాలమూరు, నల్గొండ ,ఖమ్మం ప్రాంతాలలో దాదాపు 71 శాతం ప్రవహిస్తోంది. కేవలం 29 శాతం మాత్రమే ఆంధ్రాలో పారుతుంది. పూర్తి పరివాహక ప్రాంతాన్ని ఎండబెట్టి రాయలసీమకు నీళ్ళు ఇచ్చిన ఘనత మన తెలంగాణ టిఆర్ఎస్ నాయకులకు దక్కింది. చేయాల్సిన తప్పులు అన్నీ చేసి దొంగే దొంగా దొంగా అన్న చందంగా వ్యవహరిస్తోంది. టిఆర్ఎస్. తప్పంలను కప్పి పుచ్చుకోవడం కోసం కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ కాలం గడిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపడంతో అసెంబ్లీ, మండలిని బాయ్ కాట్ చేశారు. మళ్ళీ ఏదో పాలమూరును



ఉద్ధరించినట్లు ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్నారు. రూ.35 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టుకు ఇప్పటికే 25 వేల కోట్లు ఖర్చు చేశారు కానీ చుక్క నీరు పారలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ప్రస్తుతం దాదాపు 55వేల కోట్లు కావాల్సి వుంది.కేసీఆర్ తనకు నచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు మాత్రం లక్ష కోట్లు ఖర్చు చేశారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.11 90 చొప్పున వడ్డీకి లక్షా 80 వేల కోట్లు అప్పు తెచ్చి తెలంగాణ ప్రజలపై ఆర్థికభారం మోపారు. వాస్తవాలు చెప్పకుండా పాలమూరు ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద మోసం చేసింది. ఇది చాలదంటూ నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు చెబుతూ, విషం చిమ్ముతుంది. టిఆర్ఎస్ మాటల గారడీని తెలంగాణ ,ముఖ్యంగా పాలమూరు, నల్గొండ, ఖమ్మం ప్రజలు ఎప్పటికీ నమ్మరు.ఇదిలా వుంటే 'నీళ్ల నిజాలు' అన్న అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చపై ముఖ్యమంత్రి సవివరమైన సమాధానం ఇవ్వడం జరిగింది. కృష్ణాజలాలు, రాష్ట్రాల మధ్య కేటాయింపులు, జల వివాదాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు, విపక్ష విమర్శల వంటి అన్ని అంశాలపైనా స్పష్టమైన సమగ్రమైన సమాచారాన్ని సభకు తెలియజేయడం. ప్రతి సందర్భంలోనూ సంబంధించిన పత్రాలను సభ ముందుంచి గత పాలకుల తప్పులను ఎత్తి చూపారు. "నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాత పార్టీ. ఆ తర్వాత నాయకుడు. సీఎం కుర్చీలో ఉండి తెలంగాణకు అన్యాయం చేసేలా ప్రవర్తించను. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర నాది. ఆ ప్రాజెక్టు పనులను ఆపితేనే చర్చలకు వస్తామని చెప్పిన చరిత్ర మాది అని రేవంత్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం జరిగింది. అంతకు ముందు తొలుత స్వల్పకాలిక చర్చలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్వాపరాలపై సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం, అనంతరం, పోలవరం బనకచర్ల, పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు లేదా గోదావరి జలాలను తరలించడానికి సంబంధించి ఏ ఇతర రూపంలోనైనా ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ప్రతిపాదించిన విషయం తెలిసిందే.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత పదేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో సరైన రీతిలో పురోగతి సాధించలేకపోవడం వల్ల ప్రాజెక్టు అంచనాలు, నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని పరిగణలోకి తీసుకుని పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (90 టీఎంసీలతో తాగునీటి, సాగునీటి కోసం) కు సంబంధించిన అన్ని అనుమతులు సత్వరమే ఇవ్వాలని.. శాసనసభ చేసిన తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.



రచయిత: ముచ్చర్ల దినకర్

9440704535

# మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు భాజపా కుట్ర



పి ప్రసన్నకుమార్ శర్మ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కారదర్శి.

గ్రామీణ సంక్షోభం: 1990ల చివర, 2000ల ప్రారంభంలో కరువులు, వ్యవసాయ సంక్షోభం, ఆకలి మరణాలు, మిగ్రేషన్ పెరగడంతో గ్రామీణ పేదలకు "ఉపాధి హక్కు" అవసరం తీవ్రమైంది. పూర్వ పథకాలు వున్నా వాటికీ చట్ట భద్రత లేకపోవడం తో ప్రభావం పరిమితమైంది. కార్మిక సంఘాలు, NGO\T "Right to Work" గురించి డిమాండ్ చేస్తూ పోరాడారు; ఈ డిమాండు అర్ధం చేసుకొని - 2004 ఖూూ ఎన్నికల మేనిఫెస్టోలో "గ్రామీణ ఉపాధి హామీ చట్టం" కీలక వాగ్దానంగ మారింది. MGNREGAకు మహాత్మా గాంధీ పేరు పెట్టడానికి ఖూూ ప్రభుత్వం గాంధీజీ గ్రామీణ భారతం, స్వదేశీ, అహింసా, స్వవలంబన ఆదర్శాలతో సమానత్వం చూపించడమే ప్రధాన ఉద్దేశం. గాంధీజీ "గ్రామాలే భారతదేశం" అని చెప్పారు; నరేగా ద్వారా గ్రామ పంచాయతీలు స్థానిక ప్లాన్‌లు (చెరువులు, మట్టి బంధాలు, NRM పనులు) చేసి స్వయం పాలన చేపట్టాలని లక్ష్యం.

## - UPA ప్రభుత్వ లక్ష్యాలు

ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల నిర్భయం లేని మజూరు పని హామీ; 15 రోజుల్లో పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృత్తి చెల్లించాలి.గ్రామ పంచాయతీల ద్వారా స్థానిక ప్లాన్‌లకు అనుగుణంగా పనులు (చెరువులు, రోడ్లు, నీటి సంరక్షణ); 33% మహిళలు, SC/ST ప్రాధాన్యత.కేంద్రం పూర్తి కూలీ భారం, సోషల్ ఆడిట్, గ్రామ సభలతో పారదర్శకత హక్కు-ఆధారిత ప్రజాస్వామ్య వికేంద్రీకరణ లక్ష్యం. నరేగా గ్రామీణ భారతానికి భద్రతా వలయంగా పనిచేసింది; దీని మూలం పేదల హక్కుల ఆశయమే.మహాత్మా గాంధీ ఆదర్శాలతో 2005లో మొదలైన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ (నరేగా) ఉపాధి హక్కును కల్పించి, పంచాయతీలను బలోపేతం చేసే ప్రజాస్వామ్యిక ఆయుధంగా నిలిచింది. ఖూూ ప్రభుత్వం దీన్ని "కార్యనిరత హక్కు" గా, గ్రామాల స్వపరిపాలనా శక్తిగా ప్రారంభించింది.కానీ ఇప్పుడు వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ (VB-G RAM G లేదా జి రాంజీ)తో ఈ హక్కు సంక్షేమ పథకం గా మార్చబడుతోంది డిమాండ్ ఆధారితం నుంచి అలాకేషన్ ఆధారితం, 100 రోజుల నుంచి కాగితం మీద 125 రోజులు, కేంద్ర పూర్తి భారం నుంచి 60:40 కాస్ట్ షేరింగ్ వైపు మలుపు తిరుగుతోంది.

## - తెలంగాణపై పడే ఆర్థిక భారం:

2024-25లో నరేగా పనులకు ₹12,500 కోట్లు అవసరం ఉన్నప్పటికీ, 60:40 ఫార్ములాతో రాష్ట్రం 40% లెక్క తో మిగితా ప్రభుత్వ వనరులు కూడా వాడుకుంటే సుమారు 1600 కోట్ల దాక భరించాల్సి ఉంటుంది అట్లాగే సెంటర్ నుంచి వొచ్చే 3750 కోట్ల లో పంచాయతీలకు రావాల్సిన నిధులు తగ్గుతే అవికూడా రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది వెరసి అధిక భారం రాష్ట్రరం పై పడుతుంది.వ్యయ విభజనలో కూలీలపై ఒత్తిడి : మొత్తం వ్యయంలో 60-70% కూలీలు, 25-30% మెటీరియల్, 5-8% అడ్మిన్ ఇవన్నీ రాష్ట్రం 40% పెట్టాల్సి, బకాయిలు, పనుల మందగింపు తప్పదు.

## - జి రాంజీ ఫెడరల్ వ్యవస్థకు పెద్ద దెబ్బ:

కేంద్ర అధికార కేంద్రీకరణ: 60:40 ఫార్ములాతో రాష్ట్రాలపై ఆర్థిక భారం వేస్తూ, "నార్మేటివ్ అలాకేషన్" పేరిట కేంద్రం ముందే నిధులు ఫిక్స్ చేయడం భారత ఫెడరల్ వ్యవస్థకు పెద్ద దెబ్బ. నర్మటివ్ ఆలోకేషన్ అంటే కేంద్రం ముందే ఈ స్కిం లో సాధారణ నిర్దిష్ట నిధుల మొత్తాన్ని ఫిక్స చేసి పంచాయతీలకు కేటాయించే విధానం. గ్రామంలో ఎంత డిమాండ్ వున్నా కేంద్రం నిర్ణయించే నార్మ్ప ప్రకారం ఫండ్స్ ఇవ్వడం జరుగుతుంది..ఆర్థికంగా బలహీన రాష్ట్రాలు నిధులు లేక పనులు కట్ చేస్తే, గ్రామ పంచాయతీలు కేంద్ర ప్లాన్‌లకు (పీఎం గతి శక్తి) బానిసలుగా మారతాయి, పీఎం గతి శక్తి (PM Gati Shakti) అంటే కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రారంభించిన



మొత్తం మౌలిక సదుపాయాల అంతర్గత ఇంటిగ్రేటెడ్ ప్లానింగ్ ప్లాట్‌ఫామ్ రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు, ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను ఒకే మ్యాప్‌లో చేర్చి, మల్టీ-మోడల్ కనెక్టివిటీ పెంచడం లక్ష్యం.

73వ అధికారణం పంచాయతీలకు స్థానిక ప్లానింగ్ అధికారం ఇచ్చింది, పీఎం గతి శక్తి ప్రాధాన్యతతో గ్రామాలు కేంద్ర ప్రాజెక్టుల "సబ్-కాంట్రాక్టర్లు"గా మారతాయి- గ్రామీణ అవసరాలు విస్మరణకు గురవుతాయి. ఇది సంఘం-రాష్ట్రాల మధ్య సమతుల్యతను కోతపెట్టే కేంద్రవాద విధానం, రాష్ట్రాల ఆర్థిక స్వాయత్తత్వాన్ని పూర్తిగా డామినేట్ చేస్తుంది. ఈ విధానముతో రాజ్యాంగం ఇచ్చిన 73,74 అధికరణాలు కాలరాయపడుతున్నాయి.

కార్మికుల హక్కులు, ఉపాధి హామీపై నష్టంతెలంగాణలో 32 లక్షల జాబ్ కార్డ్ ధారకులు, 15,000 కాంట్రాక్ట్ ఫీల్డ్ స్టాఫ్ నరేగాపై ఆధారపడి ఉన్నారు; జి రాంజీతో నిధుల కొరత వల్ల పనిదినాలు తగ్గి, వేతనాలు ఆలస్యమవుతాయి ఇప్పటికే ₹500 కోట్లు బకాయిలు ఉన్నాయి. గ్రామీణ వలసలు పెరిగి, రాజు/రా/మహిళా కార్మికులు (33% కోటా) మొదటి వరుసలో నష్టపోతారు; వర్షాధార వ్యవసాయ రాష్ట్రంలో కరువు/వర్షాల సమయంలో ఈ హక్కు లేకపోతే ఆకలి, ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతుంది.

హక్కు కాకుండా "ప్రాధాన్యత": SC/ST/మహిళలకు చట్టబద్ధ హక్కు కాకుండా "ప్రాధాన్యత" మాత్రమే గ్రేడింగ్ ఆధారంగా కట్ చేయగలదు. సామాజిక న్యాయం బలహీనపడటం - జి రాంజీలో రిజర్వేషన్ కాగితం మీద మాత్రమే మిగిలిపోతుంది ప్రైవేట్ సెక్టార్‌లా "పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్" ఆధారంగా నిధులు కట్ అయితే, SC/ST/మహిళల సామాజిక రిజర్వేషన్ హక్కు నార్మేటివ్ అలాకేషన్ ఒత్తిడితో పూర్తిగా కోల్పోతుంది.

- కొత్త నిబంధనలు: స్విచ్-ఆఫ్ క్లాజ్, డిజిటల్ ఒత్తిడి
- స్విచ్-ఆఫ్ క్లాజ్: కేంద్రం "ప్లాన్ ఆధారిత అలాకేషన్" పేరిట డిమాండ్ ఎక్కువైనా నిధులు కట్ చేయగలదు; వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల బ్యాన్ వల్ల కార్మికులు మరింత ఇబ్బంది పడతారు.
- GPS ట్యాగింగ్: పనివారిని ఖచ్చితమైన స్థలంలో ఉన్నారని నిరూపించమని అడుగుతుంది. కానీ గ్రామాల్లో నెట్‌వర్క్ సిగ్నల్ బలహీనంగా ఉండటం వల్ల ఇది విఫలమవుతుంది.
- AI ఆడిట్లు: డేటా ఆధారంగా పనిని పరిశీలిస్తాయి. కానీ డేటా సరిగ్గా రాకపోతే, పనివారి నిజమైన శ్రమ కనిపించదు.
-బయోమెట్రిక్ అటెండెన్స్: వేలిముద్ర/కంటి గుర్తింపు పద్ధతులు. కానీ పేదలకు స్మార్ట్‌ఫోన్ లేకపోవడం, యంత్రాలు పనిచేయకపోవడం, లేదా విద్యుత్/ఇంటర్నెట్ లేకపోవడం వల్ల హాజరు నమోదు జరగదు.2030% పని రోజులు ఈ సాంకేతిక సమస్యల వల్ల మిస్ అవుతున్నాయి. అంటే, ఒక నెలలో 69 రోజులు పనివారు వేతనం కోల్పోతున్నారు. పేదలకు ఇది ఆర్థిక నష్టం మాత్రమే కాదు, నమ్మకం కోల్పోవడం కూడా. "పని చేశాం కానీ రికార్డులో లేదు" అనే అన్యాయం జరుగుతోంది.

## - గాంధీ పేరు తీసివేయడం:

కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఏకగ్రీవంగా గాంధీ పేరు తొలగింపును ఖండిస్తూ "అహింసా మార్గదర్శకుడి అవమానం"గా చూస్తున్నాయి. రాహుల్ "పార్లమెంటు నుంచి రోడ్ల వరకు వ్యతిరేకత" ప్రకటించగా, ఇది కేవలం పేరు మార్పు కాదు, హక్కు-ఆధారిత ఆశయాన్ని డిజిటల్-కాంట్రోల్డ్ స్కీమ్‌గా మార్చే రాజకీయ ఉద్దేశ్యమేనని పార్టీలు ఆరోపిస్తున్నాయి.

## - కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయం

జి రామ్ జి తో గ్రామీణ ప్రజల జీవన విధానం హతల కుతూహలం కాకా మానదు తెలంగాణ 32 లక్షల న రే గ కార్మికుల జీవనాధారాన్ని కోతపెట్టుతూ, దేశ ఫెడరల్ వ్యవస్థకు పెద్ద దెబ్బ తీస్తూ, పంచాయతీల స్వతంత్రతను దెబ్బతీస్తూ, వెయ్యి కోట్ల ఆర్థిక భారం వేస్తూ, గాంధీ పేరును తొలగించి అహింసా ఆదర్శాలను అవమానిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్రామీణ భారతానికి చేస్తున్న అన్యాయానికి ఇది స్పష్టమైన దృష్టాంతం. వలసలు, అసమానతలు, ఆర్థిక సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి; ఇది వికసిత్ భారత్ కాదు, పేదల హక్కులను కోతపెట్టే విషమైన విధానం మాత్రమే!ఈ మార్పులతోటి మహాత్మా గాంధీ పేరే కాదు ఇటు 73, 74 అధికరణలతోటి పంచాయతీరాజ్ వ్యవస్థకే బలాన్ని ఇచ్చిన రాజీవ్ గాంధీ గారి పేరును కూడా పూర్తిగా చెరిపివేయాలని లక్ష్యంతోటే ఈ ప్రోగ్రాం ఎన్ డి ఏ గవర్నమెంట్ చేపట్టింది అనేది నిర్వివాదాంశం. దీని మీద జాతీయ ఉద్యమం చేసి ఈ బిల్లును వెనక్కి తీసుకునేట్టుగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీయవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది.



# కొమరం భీమ్ కాలనీ లో పాఠశాలను ప్రారంభించిన ఎంపీ జీ నగేష్, పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:** ఆదివారం రోజున ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆదిలాబాద్ లోని కొమరం భీం కాలనీలో పిల్లల కోసం నూతన పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ముందుగా కాలనీ లోని కుమరంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా కాలనీ వాసులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. కార్యక్రమంలో కొమురం భీం కాలనీవాసులు భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు







## తపస్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఆదిలాబాద్ ఎంపి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే




**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:**
ఆదివారం రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ 2026 నూతన వాల్ క్యాలెండరు ని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆవిష్కరించడం జరిగింది &తపస్ నూతన్ 2026 టేబుల్ క్యాలెండర్ ని అదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ ఆదివారం రోజున ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ తపస్ జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ , విద్యార్థుల్లో ఉపాధ్యాయుల్లో దేశభక్తి, జాతీయ భావం పెంపొందించడానికి చేస్తున్న కృషిని కొనియాడడం జరిగింది. తాను కూడా ఉపాధ్యాయ వృత్తి నుండి వచ్చానని ఉపాధ్యాయ సమస్యలన్నీ నాకు తెలుసని ఖచ్చితంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల కోసం తన వంతు సహకారం అందిస్తానని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని జిల్లాలో సైనిక పాఠశాల కొరకు తన వంతు ప్రయత్నం చేస్తానని , ఏ ఉపాధ్యాయ సమస్య ఉన్న ధైర్యంగా తన వద్దకు రావాలని తనవంతు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తపస్ ప్రతినిధులతో చెప్పడం జరిగింది. అనంతరం అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న విద్యారంగా శ్రేయోభిలాషులకు ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఉపాధ్యాయ సమస్యల కోసం తన వంతు కృషి చేస్తానని, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై అసెంబ్లీలో తన యొక్క వాయిస్ వినిపిస్తానని తపస్ ప్రతినిధులతో చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహన్,వలబోజు గోపికృష్ణ,బచ్చువార్ నారాయణ,కేశవ్ రావ్, యాళ్ల ఆకాష్,ఉపేందర్,విలాస్, రాజ్ కుమార్,లస్మన్న, నారాయణ, దేవ్ రావ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# సర్ ఐజాక్ పిట్మన్ ఘనంగా జన్మదిన వేడుకలు

**- న్యూ అంబికా టైప్ రైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ - మహమ్మద్ మసూద్ అలీ**

**సికింద్రాబాద్ వెలుతురు ప్రతినిధి/ తార్నాక జనవరి 04:**




తార్నాక డివిజన్ శాంతినగర్ న్యూ అంబికా టైప్‌రైటింగ్ & షార్ట్‌హ్యాండ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం సర్ ఐజాక్ పిట్‌మన్ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఆంగ్ల ఆవిష్కర్త, 1837లో ప్రపంచానికి ఫోనోగ్రఫీ (పిట్‌మన్ షార్ట్‌హ్యాండ్)ను పరిచయం చేసిన సర్ ఐజాక్ పిట్‌మన్ (1813–1897) జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ మహమ్మద్ మసూద్ అలీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిట్‌మన్ షార్ట్‌హ్యాండ్ ఆవిష్కరణ గురించి చర్చించడంతో పాటు, కేక్ కటింగ్, సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన విద్యార్థులు: సందీప్, మౌనిక, ఉదయశ్రీ, బిందు ప్రియ, సపుర ఫిరదౌస్, ముహమ్మద్ మసూద్ అలీ (ప్రిన్సిపల్). వారంతా సర్ పిట్‌మన్ సేవలను కొనియాడారు. ప్రిన్సిపల్ మహమ్మద్ మసూద్ అలి మాట్లాడుతూ, "సర్ ఐజాక్ పిట్‌మన్ ఆవిష్కరణ షార్ట్‌హ్యాండ్ రంగానికి విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది. మా విద్యార్థులు ఈ వారసత్వాన్ని కొనసాగిస్తారని ఆశిస్తున్నాం" అని అన్నారు. వేడుకలు ఇనిస్ట్యూట్ విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది

# సావిత్రి బాయి చదువుల తల్లి - సిర్రా శాంతి రాజు



**వెలుతురు, హైదరాబాద్ జనవరి 04 :**
సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శని వారం సాయంత్రం హైదరాబాద్ లోని రవీంద్రభారతి నందు సావిత్రి బాయి పూలే 195 జయంతి ఘనం గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐ.ఆర్.ఎ.ఎస్. సిర్రా శాంతి రాజు మాట్లాడుతూ మహిళలు విద్య ద్వారానే చైతన్యవంతులు కాగల రని సావిత్రిబాయి పూలే గాడంగా నమ్మారని పేర్కొన్నారు. సావిత్రిబా యి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ సీతామహాలక్ష్మీ మాట్లాడు తూ విద్యే విముక్తి అని వెల్లడించి అక్షరాల అగ్ని జ్వాలలతో చీకట్లను తరిమిన వెలుగు సావిత్రిబాయి అటువంటి తల్లిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే విశిష్ట సేవా పురస్కార గ్రహీతలు లయన్ డాక్టర్ అంబటి నటరాజు (మహబూబ్ నగర్), డాక్టర్ రాధ కుసుమ (హైదరాబాద్), లయన్ పి.సురేఖ రెడ్డి (హైదరాబాద్), మజ్జి శ్రీదేవి (విశాఖపట్నం), డాక్టర్ కొండ్రు సువార్త (విజయవాడ), ఎల్.వి.కుమార్ (హైదరాబాద్), కె.మురళీమోహన్ రాజు (నెల్లూరు), డాక్టర్ మిట్టపల్లి విజయభాస్కర్ (మిర్యాలగూడ), డాక్టర్ చీదరాల చెన్నయ్య (బుచ్చిరెడ్డి పాలెం), డాక్టర్ ఎస్.రామచంద్ర రావు (హైదరాబాద్) లను అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ పోలీస్ అకా డమీ లెక్చరర్ దేవరశెట్టి రజిత, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శరీర అవయవ దాతల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:**
ఆదిలాబాద్ జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. స్థానిక డైట్ మైదానంలో కొనసాగుతున్న అటల్ బీహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది.

ఫైనల్ లో బ్లూ స్టార్ వర్సెస్ ఈగల్ జట్లు మద్య మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగగా.. బ్లూ స్టార్ జట్టు విజేతగా నిలిచింది. గెలిచిన జట్టుకు రూ: 30 వేలు, రన్నర్ అప్ జట్టుకు రూ:20 వేలు నగదు బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. మెన్ అఫ్ ది సిరీస్, తదితర బహుమతులు సైతం అందజేశారు. డైట్ గ్రౌండ్లో క్రీడ వసతులు, మరమ్మతులకు నిధులు కావాలని నిర్వహకులు కోరారని, వాటి కోసం మూడు లక్షల రూపాయలను వారం రోజుల్లో మంజూరు చేసి ప్రొసిడింగ్ కాపీలను అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని స్టేడియాన్ని కూడా ఎంపీ నగేష్ సహకారంతో మరిన్నీవసతులు క్రీడకారులకు కల్పించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నగేష్ లాల మున్నా .ఆదిత్య. సచిన్. ముజ్జు. కరుణాకర్ రెడ్డి ధోని జ్యోతి మడవి రాజు తదితరులు పాల్గొన్నారు

## పటేల్ చెరువు తండా గ్రామ సర్పంచ్ మేఘవత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్ ను శాలువా లతోఘనంగా సన్మానించిన పటేల్ చెరువు తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రభుత్వ ఉద్యోగస్తులు

**- పటేల్ చెరువు తండాను పూర్తిస్థాయిలో అభివృద్ధిచేస్తాను**
**- సర్పంచ్ మేఘవత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్**

మంచాల వెలుతురు జనవరి 4:
మంచాల మండలం పటేల్ చెరువు తండాలో నూతనంగా సర్పంచ్ గా గెలుపొంది గ్రామ పంచాయతీ సర్పంచ్ గాబాధ్యతలు చేపట్టిన సర్పంచ్ మేఘవత్ రాజ్యలక్ష్మిలక్ష్మణ్ నాయక్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను పటేల్ చెరువు తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన పటేల్ చెరువుతండా ప్రభుత్వ ఉద్యోగస్తులుఈ సందర్భంగాఎంప్లాయిస్ అసోసియేషన్ స భ్యులు మాట్లాడుతూ పటేల్ చెరు వు తండా అభివృద్ధి కోసం చేపట్టవ లసిన వివిధ కార్యక్రమాలపై సూచనలుఅందించడంతో పాటు గ్రామ సంక్షేమం మరియు అభివృద్ధి కోసంఎల్లప్పుడూ కలిసి పనిచేస్తామని అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తామని అన్నారు పటేల్ చెరువు



తండా స ర్పంచ్ మేఘవత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ పటేల్ చెరు వు తండాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను తండావాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎ ల్లప్పుడూ ప్రజలకు సేవ చేస్తాను అని అన్నారు సన్మాన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కఎంప్లాయిస్ కి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో పటేల్ చెరువు తండా పెద్దలు వార్డు సభ్యులు ప్రభుత్వ ఉద్యోగస్తులు తదితరులుపాల్గొన్నారు

## మంచాల మండలం సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన బిజెపి పార్టీ ప్రజాప్రతినిధులకు సన్మానం

**- రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో అధిక ఎంపీటీసీలు గెలుపొంది బిజెపి పార్టీ సత్తా చాటాలి**
**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు బూర నర్సయ్యగౌడ్**



**మంచాల వెలుతురు జనవరి 4:**
మంచాల మండలం కేంద్రంలోని దండేటికార్ సత్యం పంక్షన్ హాలో మంచాల మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సన్మానసభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ హాజరై సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లను ఉపసర్పంచ్ లనువార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స ర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ప్రజలతో మ మేకమై ప్రజాసమస్యలు తెలుసుకుంటూ సమస్యల



పరిష్కారం కోసం కృషిచేసి ప్రజలనమ్మకాన్ని మమ్ము చేయకుండా గ్రామాల్లో అభివృద్ధి చేయాలి అన్నారు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి మంచి ప్రజాప్రతి నిధిగా పేరు తెచ్చుకొని బిజెపి పార్టీకి మంచి పేరు తేవాలి అని అన్నారు రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో అధిక ఎంపీటీసీ స్థానాలు గెలు పొందేలా నాయకులు కార్యకర్తలు కృషిచేసి మంచాల మండలంలో బిజెపి సత్తాచాటాలి అని అన్నారుఈకార్యక్రమం లోరాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్ర తాప్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి వింజమూ రు వెంకటరెడ్డి నారాయణ యాదవ్ దాన్నేభాషయ్య పాండాల జంగయ్యగౌడ్ నారెడ్డి నర్సింహ్మారెడ్డి కొంగర జనార్దన్ రెడ్డి మహేశ్వరం గోవర్ధనాచారి జిల్లా కౌన్సిల్ సభ్య లు చివిరాలపాండు మండల ప్రధాన కార్యదర్శి కారింగ్ రాజుగౌడ్అలాగేనూతనంగా గెలిచినా సర్పంచ్ లు జోగు శంకరయ్య లకుమల ఉమా ఉపసర్పంచ్ లు యాట రమేష్ ముదిరాజ్ బొద్దుపల్లి నాగరాజు డి దుర్గేష్ మైలారం శ్రీను 26మంది వివిధ గ్రామాల వార్డు సభ్యులు అన్ని గ్రామాల సీనియర్ నాయకులుబూత్ అధ్యక్షులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గణితంలో డాక్టరేట్ సాధించిన సైదులు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 04:**



ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని నిరూపించిన అక్కెనపల్లి సైదులు. ఎల్బీ నగర్ లోని ఎన్టీఆర్ నగర్కు చెందిన ఆయన ఇప్పటికే గణితం, భౌతిక శాస్త్రాలతో పాటు సైకాలజీ, సోషియాలజీ తదితర కోర్సులలో మాస్టర్స్ చేసి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తాజాగా గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టా సాధించారు. మధ్యప్రదేశ్లోని శివపురిలో ఉన్న పీకే యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. "అడ్వాన్స్ ఇన్వెంటరీ మోడల్స్ ఫర్ సబ్స్టిట్యూటబుల్, కంప్లిమెంటరీ, అండ్ ఇంపర్ఫెక్ట్ ఐటెమ్స్: ఎ కాస్ట్ అండ్ సస్టైనబిలిటీ అనాలిసిస్" అనే టాపిక్పై థీసిస్ సబ్మిట్ చేశారు. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన అక్కెనపల్లి సైదులు గణితంలో డాక్టరేట్ పొందడం తన చిన్ననాటి కల అన్నారు. ఆ లక్ష్యంతోనే ఉన్నత చదువులు అభ్యసించానని, ఇన్నాళ్లకు తన కల నెరవేరిందన్నారు. విఖ్యాత గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి



రోజే తనకు డాక్టరేట్ పట్టా రావడం ఆనందంగా ఉందని అన్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి కఠిన శ్రమతో డాక్టరేట్ సాధించిన సైదులు యువతకు స్ఫూర్తిగా నిలుస్తారని, ఆయన విజయం ఎందరికో ఆద ర్శమని సహచర అధ్యాపకులు, సన్నిహితులు అభినందనలతో ముంచెత్తారు.

## కాగజ్ ఘాట్ గ్రామంలో వి ఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పులు పంపిణీ చైర్మన్ అజితా రెడ్డి




**మంచాల వెలుతురు జనవరి 4:**
మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో వి ఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పులు పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్ అజితారెడ్డి ఈసందర్భంగా ప్రజాసంఘాల అధ్యక్షులు కంబా లపల్లి భాస్కర్ మాట్లాడుతూ వి ఆర్ వన్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో వృద్ధులకు కంటి పరీక్ష కంటి అద్దాలు అందించడం జరుగుతుంది మంచాల మండలంలో చాలా గ్రామాలకు త్రాగడానికివాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేసిఫిల్టర్ నీళ్లు అందిస్తున్నారు వికలాంగులకు బస్సుపాసులు హా స్పిటల్లో పేదవారికి వైద్య ఖర్చులు చాలా గ్రా మాలలో దేవాలయాలకు ఫంక్షన్ హాలు ఇల్లు కట్టుకున్న వారికి రేకులు సిమెంటు పేదవారికి చేదోడుగాఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్న అజితారెడ్డి గారికి వెంకటేశ్వర్ రెడ్డి గారికి ప్రజలందరూ ధన్యవాదాలు తెలుపుతున్నారు ఈ రోజులలో ఉన్నది దాచుకొని కూడబెట్టుకుంటున్న రోజుల్లో నేను సైతం ప్రజల కోసంసేవా కార్యక్రమాలు చేయాలని ముందుకొచ్చి ఇద్దరు దంపతులు అజితరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో ఈ మంచాల మండలంలోఅన్ని గ్రామాలకు సేవలు చేస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ఈ కార్యక్రమ సందర్భంగా కాగజ్ ఘాట్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మంచాల సహ కార సంఘం డైరెక్టర్ పంది రమేష్ఈ కార్యక్రమంలో కాగజ్ ఘాట్ గ్రామ సర్పంచ్ శిల్పారెడ్డి వంగల శ్రీకాంత్ శోభ పసుల రవి మచ్చ ప్రభాకర్ వంగల ఇబ్రహీంపరమేష్ శేఖర్ నరసింహారెడ్డి సుధాకర్ శ్రీకాంత్ రెడ్డి మచ్చ జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## దాద్ పల్లి గ్రామం వెంకటేశ్వర తండా సపవాత్ రమేష్ నాయక్ కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి



**మంచాల వెలుతురు జనవరి 4:**
మంచాల మండలం దాద్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర తండాకు చెందిన సపవత్ రమేష్ నాయక్ ఇటీవల కాలంలో అనారో గ్యంతో మృతి చెందాడు జరిగిన గ్రా మపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటేశ్వరతండాలోపర్యటించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నా యకుడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డికి సపవాత్ రమేష్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు అనే విషయం రమేష్ నాయక్ భార్య రజిత చెప్పడంతో వెంటనే స్పందించిన అభిషేక్ రెడ్డి రమేష్ కుటుంభానికి ఆర్థిక సాయం చేస్తానని చెప్పాడు చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రమేష్ కుటుంబానికి 50వేల రూపాయలుఆర్థిక సాయం ఇవ్వండి అని చెప్పడం జరిగింది వెంటనే దా ద్ పల్లి గ్రామ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి సపవత్ రమేష్ నాయక్ ఇంటికివెల్లి రమేష్ భార్య రజితకు 50 వేల రూపా యల నగదును చేశారు ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రమేష్ నాయక్ కు టుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలంలో లారీ కింద పడి ఇద్దరి మృతి



**ఆత్మకూర్ వెలుతురు జనవరి 04:**
ఆత్మకూర్ (వీ) నరసాపురంలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వచ్చిన లారీ బైక్ను ఢీకొనడంతో, బైక్ నడుపుతున్న వ్యక్తితో పాటు మరొకరు లారీ టైర్ కింద పడి అక్కడికక్కడే చనిపోయారు. మృతులది మోత్కూర్, ముశిపట్లగా స్థానికులు గుర్తించారు. వారి సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరు గ్యారింటిల పేరు తో తెలంగాణ ప్రజలను మోసగించిన రేవంత్ సర్కార్

**- బాకీ కార్డులతో ఇంటింటి ప్రచారం**

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**





**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 4:**
చిట్యాల మున్సిపాలిటీలోని 8వ వార్డు చంద్రపురి కాలనీలో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల బాకీ కార్డులను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేశారుకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాకీ ఉన్న మొత్తాన్ని క్లుప్తంగా వివరిస్తూ ఆయన వార్డులలో తిరిగారు...కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో అమలుకాని హామీలతో గద్దనెక్కింది...గద్దనెక్కిన నాటినుండి అదే పంథా కొనసాగిస్తుంది తప్పా అభివృద్ధి మాత్రం శూన్యంకాంగ్రెస్ మోసాలను ఎండగట్టడానికేచిట్యాల మున్సిపాలిటీలో పర్యటించాంచిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ హయాంలో కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాంనేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దాదాపు 30 కోట్లతో పట్టణంలో అనేక సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠదామాలు, కుల సంఘ భవనాలు వంటి అనేక పనులకు పూర్తి చేశాం.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రెండేళ్లలో ఒక్కనాడు కూడా పట్టణంలో తిరిగిన దాఖలాలు లేవు పట్టణ సమస్యలపై ఒక్కరోజు కూడా స్పందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు వస్తేనే హడావుడి చేస్తుంది ఎన్నికల లేకపోతే అసలు పట్టించుకొనే దిక్కే లేకుండా పోయింది.ఎన్నికల సమయంలో మీ వద్ద వస్తారు..కెసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధినీ, రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని బేరీజు చేసుకొనే వచ్చే ఎన్నికల్లో ఓటేయాలని పట్టణ ప్రజలను కోరుతున్నాను.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మన మున్సిపాలిటీ ప్రజలకు లాభం జరుగుతుంది.ప్రజలు ఆలోచించి ఓటేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను..



నల్గొండ జిల్లా చిట్యాల మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎమ్.ఎన్.రెడ్డి మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చిట్యాల వెలుతురు జనవరి 04:**

# రామన్నపేట బిజెపి కార్యకర్తల విస్తృత సాయి సమావేశం

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 04:**
ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు బిజెపి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశం లో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్ ను సన్మానించి, రేపు జరగబోవు ఎంపిటిసి ఎన్నికల్లో ఇప్పటిల్లాగానే బిజెపి, బీఆర్ఎస్ కలిసి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నుండి 25 మంది బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల నాయకులు బండ మధుకర్ రెడ్డి, కన్నెకంటి వెంకటేశ్వరా చారి,మొగిలయ్య పాల్గొన్నారు. సిరిపురం గ్రామ బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, జె లక్ష్మీనారాయణ, బండ శ్రీనివాస్ రెడ్డి, పున్న వెంకటేశం, కే ముత్తయ్య మరియు గ్రామ సర్పంచ్ అంబటి. ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మూడుదుడ్ల. అనూష రమేష్, వార్డు మెంబర్లు గాదె శంకర్, కె రమేష్, పి లక్ష్మి, కట్ట భాను సతీష్ రెడ్డి, జీ కృష్ణమాచారి, వెల్లంకి ఉప సర్పంచ్ రాజ్ కుమార్, బిజెపి నాయకులు ఎం ప్రభాకర్ రావు, తదితరులు దాదాపు వందమంది బీజేపీ క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బిజెపి సిరిపురం గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని, అధ్యక్షుని గా ఏలే వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి గజం సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ నీ గెలుపు బాట లో తీసుకువెళ్లాలని తీర్మానించనైనది.

# గొరిగే నరసింహ మరణం హమాలీ సంఘానికి తీరని లోటు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 04:**
మాజీ ఎంపీటీసీ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే నరసింహ మరణశీ హమాలీ సంఘానికి తీరనిలోటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. అదివారం రోజున రావన్నపేటలో మండల కేంద్రంలో జరిగిన గొరిగే నర్సింహ దశదినకర్మలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు పాల్గొని అయన చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన నరసింహ గత 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై కార్పొరేషన్ లో హమాలిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ హమాలి హమాలీ సంఘశీ నాయకునిగా పనిచేస్తూ అనేక పోరాటాలు నిర్వహించారని, రామన్నపేటలో ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందించి అందరి మన్నలను పొందారని ఆయన అన్నారు. గోరిగే నరసింహ మృతికి సంతాపం మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్యం ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, గొరిగే శంకరయ్య, పురుగుల రవి, స్వామి, అంజయ్య, పురుగుల శ్రీను, రవి, మహేష్, రమేష్, జీడయ్య, నగేష్, బాలరాజు ఉప్పలయ్య హమాలీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6న జిల్లాకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ పర్యటన

**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులు ఈ నెల 6న సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జనవరి 6న ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి, ఉదయం 10.30 గంటలకు కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చేరుకుని బ్యాగరి రాములుకు నష్టపరిహారాన్ని పంపిణీచేస్తారనీ,అనంతరం ఉదయం 11.00 గంటలకు జహీరాబాద్ మండలం రంజోల్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాలను సందర్శిస్తారని తెలిపారు. తదుపరి సంగారెడ్డి కలెక్టరేట్‌కు చేరుకుని, మధ్యాహ్నం 2.00 గంటలకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారని, సమావేశంలో భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ఎస్సీఎస్టీలకు సంబంధించిన ఆర్‌ఓఆర్ అమలు, బ్యాక్లాగ్ ఖాళీలు తదితర అంశాలపై సమీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, డీసీఓలు, ఆర్సీఓలు, సంగారెడ్డి మరియు జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ /పబ్లిక్ ప్రాసిక్యూటర్ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

# బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా దావ శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక



**హైదరాబాద్ వెలుతురు న్యూస్ జనవరి 04:**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ తెలంగాణ మాజీ చైర్మన్ ఒకలాభరణం కృష్ణమోహన్ రావు పాల్గొన్న సందర్భంగా నూతన కమిటీ పదాధికారులను రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించడం జరిగింది.నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ గారి చేతుల మీదుగా ఇచ్చి సభ్యులను సన్మానించడం జరిగింది.బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా దావ శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మాయమాటలు చెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెన్నుపోటు పొడిచిన కూడా బీసీ సమాజం మొత్తం ఏకమై గ్రామపంచాయతీ ఎన్నికలలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థులు 87 శాతం గెలుపొందడం గర్వంగా ఉందని ఈ విజయం వెనుక అనేక బీసీ సంఘాల మేధావుల పోరాట ఫలితం ఉందని రాబోయే రోజుల్లో కూడా పార్టీలకతీతంగా బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయవలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతి సంబరాల్లో బాలరత్న పురస్కారం

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 04 :**
సంగారెడ్డి జిల్లా :- హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్ లో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించిన గాన కచేరి బృందంతో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నారాయణఖేడ్ పట్టణ వైదిక పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ గారి కూతురు మహతికి విశిష్టభారత్న పురస్కారాన్ని నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా గురురాజు శర్మ దంపతులు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉత్తమమైన గానకచేరి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రోత్సాహంగా విశిష్ట బాలరత్న పురస్కారాన్ని అందించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు..



# మున్సిపల్ ఎన్నికల ఓటర్ల ముసాయిదాలో తప్పుల తడాఖా

**- ఈ నెల 10లోగ తప్పులు సవరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడతాం...**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ ఆరోపణ...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఓటర్ల ముసాయిదాలో అనేక తప్పులు దొర్లాయని సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ తీవ్రంగా ఆరోపించారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సిపిఐ డివిజన్ కార్యదర్శి కె. నర్సింలు ఆధ్వర్యంలో జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జహీరాబాద్ పట్టణంలోని 37 వార్డుల్లో ఓటర్ల జాబితాలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కొన్ని వార్డులకు చెందిన ఓటర్ల పేర్లు ఇతర వార్డుల్లోకి మారిపోయాయని, మరికొన్ని పేర్లు పూర్తిగా గల్లంతయ్యాయని చెప్పారు. దీనివల్ల ప్రజలు తమ ఓటు ఎక్కడ ఉందో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయం ఇవ్వకుండా ఆగమేఘాలపై ఓటర్ల ముసాయిదా ప్రక్రియ చేపట్టడం సరికాదని విమర్శించారు. వేరే నియోజకవర్గాలు, వేరే మండలాలు, వివిధ గ్రామాలకు చెందిన ఓటర్లను జహీరాబాద్ పట్టణంలో విలీనం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్కో కుటుంబానికి సంబంధించిన ఓట్లు మొత్తం గల్లంతయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులను ప్రశ్నించగా, తప్పులు సవరించుకోవాలంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారని తెలిపారు. అయితే ఎన్నికల సమయానికి పేర్లు ఓటర్ల జాబితాలో లేకపోతే పూర్తి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోందన్నారు. అందువల్ల జహీరాబాద్ పట్టణంలోని 37 వార్డుల్లో తప్పులు దొర్లిన అన్ని పేర్లను ఈ నెల 10వ తేదీలోగా సవరించి, గల్లంతైన ఓటర్ల పేర్లు తిరిగి నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# వెనిజులా దాడిని ఖండిస్తూ జహీరాబాద్ లో ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

**- ఇంధన నిక్షేపాల కోసమే అమెరికా దాడి...**

**- ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి**


**- సీఐటీయూ డిమాండ్...**




**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**
వెనిజులాపై అమెరికా చేపట్టిన దాడిని, వెనిజులా అధ్యక్షుడు మరియు ఆయన భార్యను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జహీరాబాద్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక్ భవన్ నుంచి తహసీల్దార్ రోడ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ, ఒక స్వతంత్ర దేశంపై అమెరికా పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు అమెరికాకు ఎవరు ఇచ్చారని అన్నారు. రాత్రిపూట అధ్యక్ష భవనంపై దాడి చేసి, ప్రజలు ఎన్నుకున్న అధ్యక్షుడిని, ఆయన భార్యను కిడ్నాప్ చేయడం అత్యంత అమానుష చర్య అని విమర్శించారు. వెనిజులాలో విస్తారమైన ఇంధన నిక్షేపాలు ఉన్నందున వాటిపై పెత్తనం కోసమే అమెరికా ఈ దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రపంచంలోనే ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు వెనిజులా అధ్యక్షుడు, ఆయన భార్య ఎక్కడ ఉన్నారన్న విషయాన్ని కూడా ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఐక్యరాజ్యసమితి తక్షణమే జోక్యం చేసుకోవాలని, వెనిజులా నుంచి అమెరికన్ సైన్యం వెంటనే వెనుకకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ప్రపంచ దేశాలన్నీ, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఖండించి ఉద్యమంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరేష్, నారాయణ, సందీప్ రెడ్డి, గుండప్ప, మొగులయా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు అర్హత సాధించిన వశిష్ట పాఠశాల విద్యార్థులు

**సదాశివ పేట వెలుతురు జనవరి 04:**



గణిత శాస్త్ర విభాగంలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం కోసం నిర్వహించే అబాకస్ పోటీ పరీక్షలు సంగారెడ్డి జిల్లా సదాశివ పేటలో ఆదివారం నిర్వహించారు. విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ పోటీలకు సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సిద్దిపేట జిల్లాల నుంచి 68 పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ఈ జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వశిష్ట పాఠశాల బొల్లారం శాఖ విద్యార్థిని జి.దీక్షిత రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. అబాకస్ పోటీల్లో అర్హత సాధించిన దీక్షిత కు విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వాహకులు, సదాశివ పేట మండల విద్యాశాఖ అధికారి శంకర్, వశిష్ట పాఠశాల నిర్వాహకులు నాగులపల్లి లోకనాధం అభినందించారు.



# మునుగోడు నియోజకవర్గం లో ఏ ఇంట్లో కూడా కంటి సమస్యతో బాధపడే వాళ్ళ ఉండొద్దు

- ఎవరు అధైర్య పడొద్దు కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా
- కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా
- మునుగోడు లో 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి










మునుగోడు వెలుతురు జనవరి 04:
మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.. జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది.. మొదటి విడత రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మున్సిపాలిటీలో నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండల కేంద్రంలో ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో, పదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం లో నిర్వహించారు... ఈ 10 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1490 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు.. ఆదివారం రోజున 11 విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు...ఐదు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు... అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది... ఈ 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు...

## ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చే

- రిపోర్టర్ల బతుకుల్లో చీకట్లు ప్రభుత్వం ఆదుకోవాలి
- యుటిఎఫ్ సంఘం అధ్యక్షులు నర్సింలు, విజయ్

వెలుతురు నారాయణఖేడ్ జనవరి 04 :



సంగారెడ్డి జిల్లా :- ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారానికి కారకులైన రిపోర్టర్ల కు ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలను ఆపద సమయాల్లో ప్రభుత్వం అ దుకోవాలని యుటిఎఫ్ నగల్ గిద్ద మండల అధ్యక్షులు నర్సింలు , ఉపాధ్యాయ సంఘం నారాయణఖేడ్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ సంతోష్ కుమార్ ఆదివారం తెలిపారు. ప్రభుత్వాలు మారిన సమాజానికి వెట్టి చాకిరి చేస్తున్న అర్హులైన రిపోర్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో గాయపడిన, మరణించిన రిపోర్టర్ల కుటుంబాలు రోడ్డుపాలవుతున్నారని, అర్హులైన రిపోర్టర్లకు సంక్షేమ పథకాలల్లో ప్రాధాన్యత, సంక్షేమనీది, ఆరోగ్య భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం, 55 సంవత్సరాలు పూర్తి ఐన రిపోర్టర్ కు పెన్షన్ సౌకర్యం, అర్హులైన వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రీపోర్టర్ రాములు కు తోటి ప్రాణ స్నేహితులు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నర్సింలు పరామర్శించరు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గణపతి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గారికి పండరిపూర్ ప్రసాదాన్ని అందజేసిన మల్గొండ

వెలుతురు నారాయణఖేడ్ జనవరి 04

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మల్గొండ




కురుమ సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. పండరీపూర్ క్షేత్రం శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి దర్శించుకుని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవలు అందించే విధంగా ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించి నేడు స్వామివారి ప్రసాదాన్ని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారికి అందించిన మల్గొండ కురుమ సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. వారితో పాటుగా నారాయణఖేడ్ మాజీ కౌన్సిలర్ అభిషేక్ శెట్టికర్ బోరంచ మాజీ సర్పంచ్ పండరి, నాగలిగిద్ద మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పండరి తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పని చేయాలి: ఎంపీ సురేష్ షెట్కార్

- న్యాల్కల్‌లో కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులకు సన్మానం...
- ఎంపీ షెట్కార్‌కు ఘనంగా సత్కరించిన హోద్నూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మీర్ జహీరుద్దీన్ మూర్తుజ...

జహీరాబాద్ వెలుతురు, జనవరి 04:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ అన్నారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని ముంగి చౌరస్తా వద్ద ఉన్న ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచులు, ఉప సర్పంచులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ఇంచార్జ్ డా. చంద్రశేఖర్ మార్గనిర్దేశకత్వంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కార్‌తో పాటు డా. చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్‌ను హోద్నూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మీర్ జహీరుద్దీన్ మూర్తుజ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ పార్టీ కోసం కృషి చేసిన మీర్ జహీరుద్దీన్‌కు పార్టీ నాయకత్వం భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జిషన్ పటేల్, మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ శుకూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉప సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు వేయలేదనే కక్షతో దళిత కుటుంబ ఇంటి కూల్చివేత

- ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన కాంగ్రెస్ పాలనపై బీజేపీ తీవ్ర విమర్శ...
- బేగరి రాములు కుటుంబానికి రూ.50 వేల నగదు సహాయాన్ని అందజేసిన మాజీ ఎంపీ బీబీ పాటిల్...

జహీరాబాద్ వెలుతురు జనవరి 04:

కూల్చడం తప్ప కట్టడం తెలియని కాంగ్రెస్ పాలన మరోసారి తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో దళిత కుటుంబంపై కక్షసాధింపుకు పాల్పడటం తీవ్ర ఆగ్రహానికి గురిచేసిందన్నారు. దళితుడైన బేగరి రాములు ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం అమానుషమని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ అని పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన జహీరాబాద్ మాజీ ఎంపీ బి బి పాటిల్, జహీరాబాద్ టౌన్ 2 అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంత్ పూర్, భారతీయ జనతా పార్టీ నాయకులు గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మీకు పూర్తి న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని, భయాందోళనలకు లోనుకావద్దని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రజల తీర్పును గౌరవించలేని కాంగ్రెస్ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక ఓటర్లపై దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని, బాధిత



కుటుంబానికి ప్రభుత్వ స్థాయిలో న్యాయం జరిగేలా అన్ని వేదికలపై పోరాడుతామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. తక్షణ సహాయంగా జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ బేగరి రాములు కుటుంబానికి రూ.50 వేల నగదు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.





## నూతన వస్త్రం కార్యక్రమంలో పాల్గొన్న కురుమ సంఘం నాయకుడు

వెలుతురు నారాయణఖేడ్ జనవరి 04

:సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల్ గ్రామం వెంకటాపూర్ పద్మశాలి సాయిలు కూతురులు నూతన వస్త్రం కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మేకల మల్గొండ రానాపూర్ పీరన్న మెగావా లక్షనాయక్ కమ్మరి దశరథ్ పద్మశాలి ప్రకాష్ ఇతరులు పాల్గొనడం జరిగింది.